# 2 సంస్థలతో వీఐటీ ఏపీ ఎంవోయూ

హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ): రెండు ప్రతిష్ఠాత్మక సంస్థలతో వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-ఆంధ్రప్రదేశ్ బుధవారం ఎంవోయూ కుదుర్చుకున్నది. అల్ఫాబీటా ఇన్ కార్పొరేషన్ (యూఎస్ఏ), టాప్‌గ్లైట్ రీసెర్చ్‌ల్యాబ్‌తో వర్సిటీలోని స్కూల్ ఆఫ్ బిజినెస్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నది. కార్యక్రమంలో వీఐటీ ఏపీ వీసీ డాక్టర్ ఎస్వీ కోటారెడ్డి, స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డాక్టర్ జయవేలు, అల్ఫాబీటా ఇన్ కార్పొరేషన్ సహ వ్యవస్థాపకుడు శివవిశ్వేశ్వరన్, సీవోవో సత్యనారాయణ్ పళనియప్పన్, వీఐటీ ఏపీ రిజిస్ట్రార్ సీఎల్‌వీ శివకుమార్ పాల్గొన్నారు.

04/03/2021 Hyderabad Pg 10